# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 15 జూన్ 2024





## ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రివ్యూ మీటింగ్

**కడప వైద్యవిభాగం, జూన్ 14, ప్రభాతవార్త:**

కడప నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, కడప పార్లమెంటు అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డిలు అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి పలు విషయాలపై సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రాంప్రసాద్‌రెడ్డికి రవాణా శాఖ

### -మంత్రి హోదాలో నేడు రాయచోటికి రాక : సంబరాలకు భారీగా ఏర్పాట్లు



**కడప, జూన్ 14, ప్రభాతవార్త బ్యూరో:**

ఇటీవల కొత్తగా కొలువుదీరిన చంద్రబాబు క్యాబినెట్‌లోని మంత్రులకు శుక్రవారం శాఖలు కేటాయించారు. మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్న మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి రవాణా, క్రీడలు, యువజన విభాగ మంత్రిత్వ శాఖలను కేటాయించారు. మంత్రి హోదాలో మొదటిసారి రామ్‌ప్రసాద్‌రెడ్డి సొంత నియోజకవర్గం రాయచోటికి శనివారం రానున్నారు. అనూహ్య విజయంతో మంత్రి పదవి దక్కించుకున్న రాముడికి ఘనంగా స్వాగతం పలికేందుక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి ప్రయత్నంలోనే మంత్రి పదవీ వరించడం రాయచోటికి మొదటిసారి అమాత్య పదవి లభించడంతో రాయచోటి వాసులు ఉత్సాహంతో ఉరకలేస్తున్నారు. అంతే కాక మంత్రి పదవీ పొందిన రామ్‌ప్రసాదరెడ్డిపై ఇక్కడి వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వెనకబడిన ప్రాంతమైన రాయచోటి అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు విజయవాడ వెళ్ళి రామ్‌ప్రసాదరెడ్డిని కలసి అభినంధనలు తెలిపారు. ఈ రోజు ఉదయం 10 గంటలకు గువ్వలచెరువు నుండి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలసి భారీగా ఊరేగింపు నిర్వహించనున్నారు. అడుగడుగున నీరాజనాలు పలికేందుకు గుంటూరు నుండి ప్రధాన పట్టణాల్లో మంత్రి రామ్‌ప్రసాదరెడ్డి ఫ్లెక్సీలు, కటౌట్‌లు ఏర్పాటు చేశారు.




## నగర ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తా...

### – కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవరెడ్డి



**కడప వైద్యవిభాగం, జూన్ 13, ప్రభాతవార్త:**

నాపై నమ్మకం ఉంచిన కడప నగర ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తానని రెడ్డప్పగారి మాధవిరెడ్డి టీడీపీ జిల్లా అద్యక్షులు శ్రీనివాసులురెడ్డి అన్నారు. శుక్రవారం నగర్‌లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెదేపా కడపలో విజయం సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. ఎమ్మెల్యే అవినీతికి సహకరించిన అధికారుల ప్రవర్తన మార్చుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. మా నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఐదు పథకాలపై సంతకాలు చేయడం శుభ పరిణామమన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న మాజీ ఉప సీఎం రూ.2300 కోట్లతో పనులు చేశామని చెప్తున్నారు. ఎక్కడ చేశారో వివరాలు ఇవ్వమంటే ఇంత వరకు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

వార్త 4వ పేజీలో



## ఎస్ఆర్ఐటీ - సీఈఎంఎస్‌ల మధ్య ఎంఓయూ




**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 14, ప్రభాతవార్త:**
సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం విశాఖపట్నం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్‌మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (సీఈఎంఎస్) ఎస్ఆర్ఐటీల మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. దీని వలన విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇంటర్న్‌షిప్‌లు, సర్టిఫైడ్ కోర్సులు, స్వల్పకాలిక ప్రాజెక్టులు, వర్క్‌షాప్‌లు, ప్లేస్‌మెంట్ సహాయం, ఎఫ్‌డీపీలు పరిశోధన మరియు విద్యా కార్యక్రమాల ద్వారా ప్రయోజనం పొందుతారని ఈ ఒప్పంద కార్యక్రమాల ద్వారా ప్రయోజనం పొందుతారని ఈ ఒప్పంద కార్యక్రమంలో సేతమాధవన్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ (సీఈఎంఎస్), సి.డా.గోపికృష్ణ శివమ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఈఎంఎస్), మరియు కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, సెక్రటరీ మరియు కార్యదర్శి వీర కల్యాణ్‌రెడ్డి, డా.పాండురంగన్ రవి (ప్రిన్సిపల్) పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం కుదుర్చుకోవడంతో ఎస్ఆర్ఐటీ కళావాల మరో మైలు రాయిని చేరుకుందని వీర కల్యాణ్‌రెడ్డి, ప్రిన్సిపల్ అన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ రాయలసీమ మొట్ట మొదటి సారిగా మా కళాశాల ఎంఓయూ చేసుకోవడం గర్వించదగ్గ విషయం.

## డీఎస్సీపై తొలిసంతకం సంతోషకరం

**కడప వైద్యవిభాగం, జూన్ 14, ప్రభాతవార్త:**
తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తొలి సంతకం డీఎస్సీ అమలు కోసం చేయడం సంతోషకరమని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, రైతు సంఘం నాయకుడు ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం కమలాపురం తెదేపా కార్యాలయంలో వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ పునరుద్దరణ తదితర మంచి కార్యక్రమాలకు సంతకాలు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం




**కమలాపురం, జూన్ 13, ప్రభాతవార్త:**
జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాల కమలాపురంలో ఛైర్మన్ సీవీ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్తం సరైన సమయంలో అందక ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అందుకే రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి అని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ డా.వినోద్‌కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రస్తుత కాలానికి చాలా అవసరం. యువత ముఖ్యంగా సరైన సమయంలో రక్తదానానికి స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన 10 మంది కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. రక్తదానం చేసిన అధ్యాపకులకు, విద్యార్థులకు రిమ్స్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డా.పల్లా కృష్ణ, డి.వినయ్‌కుమార్, శ్రీవాణి, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్తులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో సుబ్బారావు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం

**ప్రొద్దుటూరు, జూన్ 14, ప్రభాతవార్త:**



గత ఎన్నికలలో వైసిపి ఓటమి చెందడంతో మనస్థాపానికి గురై ఎన్వి సుబ్బారావు ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధ కలిగించిందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆదేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ కుటుంబానికి ఆప్తమిత్రుడుగా ఉంటూ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు మాజీ సిఎం జగన్, ఎమ్మెల్యేగా తాను ఓటమి పాలు కావడంతో జీర్ణించుకోలేక సుబ్బారావు ఆత్మహత్యకు పాల్పడటం తమ కుటుంబాన్ని కలిచి వేసిందన్నారు. తమ ఆప్తమిత్రుడును కోల్పోయి తాము ఎంతో బాధపడుతుంటే తెలుగుదేశం పార్టీ నాయకులు తనపై దుష్ప్రచారానికి దిగడం దూర్మర్గమన్నారు. సుబ్బారావు ఎన్నికలలో తనకు 12కోట్ల రూపాయలు అప్పులు ఇప్పించారని అలాగే జూదంలో అప్పులు చేశారని ఆ అప్పులు చెల్లించలేక ఆత్మహత్య చేసుకున్నారని సామాజిక మాధ్యమాలలో దుష్ప్రచారానికి దిగారన్నారు. సుబ్బారావు చనిపోయే ముందు ఏడు ఉత్తరాలు రాసి తనకు సంబంధించిన బంగారాన్ని కవర్లో పెట్టి తన భార్యకు కొరియర్ ద్వారా పంపించారని తెలిపారు. అందులో సుబ్బారావు కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ఓటమిని జీర్ణించుకోలేదు ఆత్మహత్య చేసుకున్నట్లు స్పష్టం అవుతుందన్నారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, గోపల్లె సర్పంచ్ జీరెడ్డి గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, పాతకోట వంశీధర్ రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ విడుదలపై హర్షం

**బద్వేలు, జూన్ 14 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను ప్రకటించిన విధంగానే తొలి సంతకం మెగా డిఎస్సీపై చేయడం హర్షనీయమని జిల్లా డెమోక్రటిక్ పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో బిఈడీ, డీఈడి చదివిన వారు అనేకమంది ఉన్నారని, రాబోయే కాలంలో 117 జీవోను రద్దు చేసి తద్వారా వచ్చే దాదాపు 30వేల ఉపాధ్యాయ పోస్టులపై కూడా ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన తీసుకున్న ప్రథమ నిర్ణయం ద్వారానే ఆయన పాలన ఎలా ఉండబోతుందో తెలుస్తుందన్నారు. అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయులకు, పాఠశాలలకు మంచి రోజులు వస్తున్నందుకు హర్షం వ్యక్తం చేవారు. ఇదేవధంగా గత ప్రభుత్వం చేసిన పాఠశాలల విలీనంను కూడా నిలుపుదల చేసి 1నుంచి 5 వ తరగతి విద్యార్థులు ఒక చోట ఉండాలని ప్రతి పాటశాలలలో విద్యార్థుల సంఖ్యకు సంబంధం లేకుండా కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే త్వరలో ప్రభుత్వం సీపీఎస్ విధానంపైకూడా ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటారని ఆకాంక్షిస్తున్నామన్నారు.

### రావులపల్లిలో హెల్త్ వెల్నెస్ ససెంటర్ నందు

## నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ కార్యక్రమం

**ఖాజీపేట, జూన్ 14, ప్రభాతవార్త:**



ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఖాజీపేట, రావులపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో నందు నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ఎస్.ఆయేషా సుల్తానా ఆధ్వర్యంలో జరిగింది. ఈ అసెస్మెంట్ నందు డాక్టర్ పి.సంతోష్ బాబు, డాక్టర్ వాళ్ల వెర్మతి తనిఖీ చేశారు. అలాగే విలేజ్‌లో ఉన్న కొంతమంది దగ్గర విచారించారు. వినతులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్‌బాబు, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, ఆశ నోడల్ అధికారి అరుణకుమారి, శోభన్ బాబు, సుజాత, రాధ, రోజా, ఆశలు గంగాభవాణి, ఎలిషామ్మ, ఆరోగ్య మేరి సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం






**కడప లీగల్, జూన్ 13, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన రోజే 2వ సంతకంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు పరుస్తూ తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని తెదేపా న్యాయవిభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ క్రిమినల్ న్యాయవాది జి.ఎస్.మూర్తి అన్నారు. కడప పట్టణంలో గల జిల్లా ప్రధాన న్యాయమూర్తి గేట్ వద్ద శుక్రవారం వందలాది మంది న్యాయవాదులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం ప్రజల, రైతుల ఆస్తులకు భద్రత లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి ఉన్నారు. అలాగే తెదేపా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రచార సభలో పాల్గొన్న చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం అందులో జరిగే మోసాలను వివరించడం జరిగింది. ప్రధానంగా పలు ప్రచార సభల్లో చంద్రబాబు ప్రజలకు వివరించడం జరిగిందని అందుకే బాధ్యతలు చేపట్టిన వవెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు పరిచి ప్రజల ఆస్తులను రక్షించే బాధ్యత తీసుకోవడం సంతోషకరమన్నారు. ప్రజలకు రక్షణ, సంక్షేమ పథకాలు అమలులో దేశ వ్యాప్తంగా ఉన్న నాయకులలో దీటైన వ్యక్తి చంద్రబాబు అన్నారు. న్యాయవాదులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు పరిచేందుకు తెదేపా న్యాయవిభాగం కృషి చేస్తోందన్నారు. అలాగే ఉమ్మడి కడప జిల్లాలోని రాయచోటి న్యాయవాదుల సంఘం కూడా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై సీఎం చంద్రబాబు నాయుడుకు దన్యవాదాలు తెలిపారు. అనంతరం తెదేపా రాష్ట్ర నాయకులు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తారని ఇందులో భాగంగానే బాధ్యతలు చేపట్టిన రోజే 5 హామీలపై సంతకాలు చేశారన్నారు. ఇందులోనే 2వ అంశం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై సంతకం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర తెదేపా నాయకులు బాలిశెట్టి హరిప్రసాద్ న్యాయవాదులనుద్దేశించి మాట్లాడుతూ న్యాయవాదులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని నెలల పాటు విధులు బహిష్కరించి నిరసనలు చేశారన్నారు. న్యాయవాద సంఘం నాయకులు, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు దృష్టికి తతీసుకెళ్లి వినతులు సమర్పించడంతోనే ఈ చట్టాన్ని రద్దు చేశారన్నారు. ఎన్నికల ముందు తెదేపా రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలను, హామీలను అమలు పరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా అధ్యక్షుడు మాజీ పీపీ శివశంకర్‌రెడ్డి, తెదేపా లీ గల్ విభాగం అధికార ప్రతినిధి ఆదినారాయణ, సీనియర్ న్యాయవాది గౌతం కుమార్, రమేష్, సురేష్, బాలాజీ, శివరామకృష్ణ, ఉపాధ్యక్షుడు ముద్దనూరు బాషా, మాజీ జీపీ గుర్రప్ప, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్ రావు తదితర సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

**సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాద సంఘం**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు 2వ సంతకంగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు పరుస్తూ తీసుకున్న నిర్ణయం న్యాయవాదులంతా స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి.గుర్రప్పనాయుడు, ప్రధాన కార్యదర్శి కెనడిలు తెలిపారు. కడప కోర్టు ఆవరణలో ఉన్న న్యాయవాదుల సంఘం కార్యాలయంలో న్యాయవాదుల సంఘం కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడు బుగ్గల గుర్రప్పనాయుడు మాట్లాడుతూ న్యాయవాదులందరూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు పరచాలని కొన్ని నెలల పాటు కోర్టులకు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేసి పలువురికి వినతిపత్రం అందజేశారన్నారు. ఎన్నికల సభలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రద్దు పరుస్తూ దస్త్రంపై సంతకం చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.

### కక్ష సాధింపులు వద్దు

## అభివృద్ధిలో పోటీ పడండి

**రైల్వేకోడూరు, జూన్ 14, ప్రభాతవార్త:**
రైల్వేకోడూరులో ఇటీవల ఉమ్మడి అభ్యర్థి గెలిచిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కొంతమంది అల్లరి మూకలు వైసీపీ చేసిన అభివృద్ధిని దురుద్దేశంతో తమ పార్టీ నాయకుడు రామిరెడ్డి ధ్వజరెడ్డి నిర్మించిన బస్ షెల్టర్ ను ధ్వంసం చేఇస విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు జరిగిన సంఘటనను తోలుగేట్ వద్ద పరిశీలించి, అనంతరం చిట్వేల్ రోడ్డులో ఉన్న శిలఫలకాన్ని ధ్వంసం చేసిన సందర్భాన్ని కూడా ఆయన సంబంధిత కార్యకర్తలతో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తాను 20 సంవత్సరాలుగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అయితే ప్రతిపక్షాల జోలికి వెళ్లలేదని ముఖ్యంగా తాను చీమకు కూడా హాని తల పెట్టలేదని విషయాన్ని అల్లరి మూకలు తెలుసుకోవాలని ఆయన హితువు పలికారు. శుక్రవారం రైల్వేకోడూరు పట్టణంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముఖ్యంగా అధికారం చేపట్టిన నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టి పోటీ తత్వాన్ని కలిగి ఉండాలని ఆయన అన్నారు. కేవలం కక్ష సాధింపులు, దురుద్దేశాలు పక్కన పెట్టుకోవాలని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజరెడ్డి, చెవ్వు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రాజు, రఘు, నాగరాజు రమణారెడ్డి, రాజారెడ్డి, వైయస్ కరిముల్లా, బత్తాల సుబ్రహ్మణ్యం, మల్లికార్జున, వినోద్ ఖన్నా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సీనియర్ అడ్వకేట్ త్రివిక్రమ్‌సింగ్

**బద్వేలు అర్బన్ , జూన్ 14 (ప్రభాతవార్త) :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిసన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కమిటి సమావేశాన్ని శుక్రవారం ఆలయ ప్రాంగణంలో సెక్రటరీ గొడిసిపాటి అంకయ్య, ధర్మకర్త వల్లంకొండు వెంకటరమణ, ట్రెజరర్ వల్లం కొండు శివకుమార్, చీదళ్ల రమణయ్య, సూరు సుబ్బారావు, గొడిసిపాటి ప్రభాకర్, బండారు సురేష్‌బాబు, మాడపూరు వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్‌కు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 28వ తేదినుంచి జూలై 3వ తేది వరకు జరగబోయే స్వామివారి బ్రహ్మోత్సవాల నిధిని అడ్వకేట్ చేతుల మీదుగా అందించారు. జరగబోయే బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలలో ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్ కమిటి సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి వీరేశాచార్యు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన సీనియర్ న్యాయవాది పీవీఎన్. ప్రసాద్

**బద్వేలు అర్బన్ , జూన్ 14 (ప్రభాతవార్త) :**



దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డిని శుక్రవారం టీడీపీ యువనేత రితేష్‌రెడ్డి, ఏపీ ఆర్యవైశ్య మహాసభ లీగల్ సెల్ అడ్వయిజర్ పీవీఎన్. ప్రసాద్ లు విజయవాడలోని దుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం పీవీఎన్.ప్రసాద్ మట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం నారాయణరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం అభినందనీయమని, ఆయన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయనను దేవాదాయ శాఖ మంత్రిగా నియమించడం సంతోషమకరమన్నారు. రా ష్ట్రంలో అన్ని దేవాలయాల అభివృద్ధికి పాటుప డాలని వారు కోరారు. అనంతరం మంత్రితో కలిసి దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

## నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దు

**తొండూరు, జూన్ 14, ప్రభాతవార్త ః**
మండలంలోని రైతులందరూ నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని వ్యవసాయాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనం మంచిదైతే తప్పనిసరిగా పంట దిగుబడులు బాగుంటాయన్నారు. విత్తనాన్ని ఎంపిక చేసే క్రమంలో ఆయా ప్రాంతాలకు అనువైన సమాచారాన్ని వ్యవసాయ పరిశోధనా సంస్థల ద్వారా, వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకోవాలన్నారు. లైసెన్సులు కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వాటికి సంబంధించి రశీదులు తప్పనిసరిగా భద్రపరచుకోవాలన్నారు. పూత రాని పక్షంలో నష్టపరిహారం కోసం రశీదు అవసరం ఉంటుందని తెలిపారు.

## కూటమి ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలి

**పోరుమామిళ్ల, జూన్ 14 ప్రభాతవార్త :**
ఎన్నికలలో ఇచ్చిన మామీన్ని కూటమి అమలు చేయాల్సిన బాధ్యత టీడీపీ కూటమిపై ఉందని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వానికి కొంత సమయం ఇస్తామని హామీలు అమలు చేయకపోతే ప్రజల పక్షాన నిలదీస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి గురువారం ఎమ్మెల్సీలతో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారని, మండలిలో ప్రజల పక్షాన జగన్ సైనికుల్లా పోరాటం చేస్తామని, ఎన్నికల ఫలితం విషయంలో ఎక్కడ పొరపాట్లు జరిగాయో సమీక్షిస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉండడం తమకు కొత్తేమి కాదన్నారు. గతంలో ఇబ్బందులు పెట్టినా పైకి లేచిన తరహాలోనే ఇప్పుడు కూడా వ్యవహరిస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సీఎం చంద్రబాబు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్నారు.

## గరుడవాహనంపై దర్శనమిచ్చిన శ్రీనివాసుడు

**: గ్రామోత్సవంలో బాగంగా అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**బద్వేలు అర్బన్ , జూన్ 14 (ప్రభాతవార్త) :**



పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ పూజారి రమేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారు జాము నుంచే స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం గరుడ వాహనంపైన స్వామివారు పురవీధులలో పలువురు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి గ్రామోత్సవం వెంట నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కోరిన కోర్కెలు తీర్చే వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు అడుగడుగునా స్వామివారికి నీటిని వారు పోసి కాయ కర్పూరం సమర్పించి భక్తిని చాటుకున్నారు. గ్రామోత్సవంలో పలువురు భక్తులు ఆలయ కమిటి సభ్యులు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో శివయ్యలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక హోమాలలో పలువురు భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ శ్రీధర్, నారాయణరెడ్డి, కేశవరెడ్డితో గంజికుంట మల్లేశ్వరితో పాటు కొండారెడ్డి, ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య, కొండయ్య భక్తులు పాల్గొన్నారు.



## గోవులను వధించడం చట్టరీత్యా నేరం

**వేంపల్లె, జూన్ 14, ప్రభాతవార్త ః**



గోవులను వధించడం చట్టరీత్యా నేరమని వేంపల్లె సీఐ చాంద్‌బాషా తెలిపారు. వేంపల్లెలోని పోలీసుస్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం శాంతికమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరగనున్న బక్రీదు పండుగ సందర్భంగా గోవులను వధించి మాంసం విక్రయించడం, తినడం చేయకూడదని తెలిపారు. ఎక్కడైనా అలా జరుగుతున్న మీ దృష్టికి వస్తే తమకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, పీస్ కమిటి సభ్యులు రెడ్డెయ్య, షేక్షావలి, మణిగోపాల్‌రెడ్డి, మునీర్ అహమ్మద్, హరి, హజ్రా, ఖాజాహుసేన్, మెడికల్ బాబు, తెలంగాణ వలి, అంజాద్‌అలీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యకుమార్‌కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పదవి ఇవ్వడంపై హర్షం

**బద్వేలు అర్బన్, జూన్ 14 (ప్రభాతవార్త) :**



2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి భారీ మెజార్టీతో గెలుపొందడం ఎంతో సంతోషకరమని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి పవన్‌కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు కొలిశెట్టి రమణయ్య అన్నారు. ఎన్‌డీఏ కూటమిలో భాగంగా ధర్మవరం బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన సత్యకుమార్‌కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి జగన్ ప్రకటించడం అభినందనీయమని శుక్రవారం మంత్రి సత్యకుమార్‌ను బీజేవైఎం నాయకులు పవన్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ సత్యకుమార్ బీజేపీ జాతీయ కార్యదర్శిగా ఉంటూ రాష్ట్రంలో బీజేపీని ముందుకు తీసుకుపోవడంలో కీలకపాత్ర వహించారన్నారు. ధర్మవరంలో బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన వారికి మంత్రి రావడం సంతోషకరమన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో మెరుగైన సేవలందించాలని వారు కోరారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**పులివెందుల, జూన్ 14, ప్రభాతవార్త ః**
రక్తదానం ప్రాణదానంతో సమానమని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ సర్వజన ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు దివ్య డెంటల్ క్లినిక్ డాక్టర్ అనూప్‌రెడ్డితో పాటు 20మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. 18 నుండి 60ఏళ్ల యవసు ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు,

**మైదుకూరు జూన్ 14, ప్రభాతవార్త :**
మాజీ సిఎం జగన్ మోహన్‌రెడ్డిని శుక్రవారం విజయవాడ తాడేపల్లిలో కడప జిల్లా వైసిపి నాయకులు ఎమ్మెల్సీ ఆర్.రమేష్ యాదవ్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నెట్లపల్లి శివరామ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల శివయాదవ్, వైసిపి సీనియర్ నాయకులు బంగారు నాగయ్య తదితరులు కలిసి జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రక్రియ తీరుతెన్నుల గురించి వివరించారు. ఈ సందర్భంగా జగ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ క్యాడర్ దైర్యంగా ఉండాలని 2029లో వైసిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని స్రుత ప్రభుత్వానికి కొంత కాలం వ్యవధి తర్వాత ప్రజల పక్షాన పోరాడేందుకు వైసిపి శ్రేణులు సిద్దంగా ఉండాలని సూచించారు.

# ముఖ్యమంత్రి సామాజిక పెన్షన్లు పెంపుపై హర్షం

### పట్టణ వికలాంగుల సంఘం అధ్యక్షులు మౌళాలి



**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక పెన్షన్లు మొత్తాన్ని పెంచడంపై విహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు, వికలాంగుల సంఘం పట్టణ అధ్యక్షులు మౌళాలి హర్షం వ్యక్తం చేశారు. మిషన్‌కాంపౌండ్‌లో శుక్రవారం వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మౌళాలి మాట్లాడుతూ ఫించన్ దారులకు రూ3 వేలు ఉన్న ఫించన్‌లను రూ.4వేలకు పెంచారని, వృద్దులు, వితంతువులు, ఒంటిరి మహిళలు, నేతన్నలు మత్యకారులు, హిజ్రాలకు 4వేలు, దివ్యాంగులకు, రూ.6వేలు, దయాలసీస్, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15వేలు చొప్పున పెంచడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటపతి, గోపాల్, శ్రీరాములు, సోమశేఖర్‌రెడ్డి, థామస్, దొరస్వామి, పెన్షనర్లు పాల్గొన్నారు.

### అలాంటి...వరదను ఇప్పటికి మరవలేము

# ఆ విషాద సంఘటనకు 29ఏళ్ళు

### మదనపల్లె ప్రజలు మరవని వరద : అబ్బో...గుర్తుకొస్తే..భయంవేస్తోంది...



**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త:**
మదనపల్లె పట్టణంలో 29 ఏళ్ళ కిందట జరిగిన ఓ విషాద సంఘటన తెలుసుకుంటే మదనపల్లె ప్రజలు ఇప్పటికి ఉలిక్కిపడుతారు. మదనపల్లె పట్టణాన్ని ఒక్కసారిగా వరదనీరు ముంచెత్తింది. అప్పుడు ఈ వరదల్లో చిక్కుకొని 33మంది మృత్యువాతపడ్డారు. కోట్లాది రుపాయల ఆస్థి నీటిపాలైంది. ఇలాంటి సంఘటన 1996లో జూన్ 14న జరిగింది. వారం రోజులు పాటు భారీ వర్షాలు అప్పట్లో కురిశాయి. ఈ వర్షాలకు పట్టణ ఎగువనున్న కదిరమ్మ చెరువు, వేంపల్లిచెరువు, కోళ్ళబైలు చెరువు, బొమ్మనచెర్వు, కొత్తపల్లి చెరువు, కోమిటివాని చెరువుల్లోకి భారీ వరదనీరు చేరింది. వరద నీరు ఎక్కువుగా రావడంతో సుమారు 7చెరువులు తెగిపోయి పట్టణాన్ని ముంచెత్తాయి. బాహుదా, బుగ్గకాలువ ఆనుకొని ఉన్న సిటిఎం రోడ్డు, మేధర్‌వీధి, ఆర్టీసిబస్టాండు, బెంగుళూరు బస్టాండు, అవెన్యూరోడ్డు మీదుగా వరదనీరు ప్రవహించింది. సుమారు 12అడుగుల ఎత్తు వరకు వరదనీరు వెళ్లడంతో లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరాయి. నిత్యం రద్దీగా ఉండే సిటిఎం రోడ్డు, చిత్తూరు బస్టాండు, బెంగుళూరు బస్టాండు ప్రాంతాల్లో ఈ వరదనీటిలో చిక్కుకుపోయాయి. పలు నివాసగృహాలు నేలమట్టం అయ్యాయి. వ్యాపార సముదాయాలు, సినిమా థియోటర్, షాపింగ్‌మాల్స్‌లోకి నీరు చేరడంతో కోట్లాదిరుపాయలు వస్తువులు దెబ్బతిన్నాయి. సుమారు రూ.50కోట్ల మేర ఆస్థి నష్టం జరిగింది. ఇలాంటి వర రాష్ట్రంలో ఓ ఊపు ఊపింది. అప్పుడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. తెగిన చెరువులకు మరమ్మత్తులు చేయించారు. అప్పుడు జరిగిన ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన పట్టణ ప్రజలు నేటికి మరచిపోకుండా జూన్ మాసంలో జరిగిన విషాదంపై చర్చించుకొంటారు. ఇప్పటికి భారీ వర్షాలు పడితే పట్టణం ఎగువనున్న చెరువులన్నీ నిండితే ప్రజలు భయపడడం జరుగుతోంది.

# పౌరసరఫరాల గోడౌన్ సమస్య పరిష్కారం



**తంబళ్లపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండల కేంద్రంలో దశాబ్దాలుగా పౌరసరఫరాల గోడౌన్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తొలుత తహసీల్దార్ కార్యాలయంలో గోడౌన్ నిర్వహించినా వర్షానికి తడిసిపోయేవి అనంతరం మండల కేంద్రంలో పలుచోట్ల ప్రైవేటు గోడౌన్లలో పౌరసరఫరాల నిల్వతో పాటు సరఫరాకు తీవ్ర అసౌకర్యంగా ఏర్పడేది. ఈ సమస్య పరిష్కారానికి తంబళ్లపల్లె ఐటీఐ మైదానం పక్కనే గల ప్రభుత్వ భూమిలో గత ఏడాది క్రితం పౌర సరఫరాల గోడౌన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వారం రోజులుగా గోడౌన్ పైకప్పు పనులకు భారీ క్రేన్ల సహకారంతో పూర్తి చేశారు. త్వరలో పౌరసరఫరాల గోడౌన్ పూర్తయి వినియోగంలోకి వస్తే దశాబ్దాల నుంచి రేషన్ డీలర్లు, సరుకు రవాణా వాహనదారులు సమస్యలు పరిష్కారమైనట్లేనని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు ఎమ్మెల్యేచే విద్యాకిట్లు పంపిణీ

### జడ్పిహెచ్‌ఎస్‌లో ఇంటర్ విద్య ప్రారంభం



**మదనపల్లెక్రైం, జూన్ 14 ప్రభాతవార్త :**
మదనపల్లె జడ్పి ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేతులమీదుగా శుక్రవారం విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర ఉంటుందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలలో మౌళిక వసతులు కల్పన, మంచి విద్యాబోధన ఉపాధ్యాయులచే చేయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాదినుంచే ఇంటర్ విద్యను ప్రారంభం చేశామని, రెండు గ్రూపులతో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనంతరం గత ఏడాది టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ కనపరచిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రధానం చేస్తూ విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శివప్రకాష్‌రెడ్డి, డివైఈఓ శ్రీరామ పురుషోత్తం, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, హెచ్‌ఎం సుబ్బారెడ్డి, ఎల్లంపల్లి ప్రశాంత్, జంగాల శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన విజయభారతి సేతు



**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు శుక్రవారం విజయభారతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో ఘన సన్మానం జరిగింది. కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ డాక్టర్ సేతు ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సన్మానించారు. పాఠశాలకు ఆహ్వానించి సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, వీసికే పార్టీ రాష్ట్ర కార్యదర్శి పిటిఎం శివప్రసాద్, మాజీకౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధా,రంగస్వామి,చిన్ని, మనోహర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం వీరాభిమాని గుండెపోటుతో మృతి



**నిమ్మనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అత్యధిక స్థానాల్లో గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం జరిగిన మరుసటి రోజే అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలం ముష్టూరు పంచాయితీ ఎర్రప్పగారిపల్లె నివాసి తెలుగుదేశం వీరాభిమాని పాలే వెంకటరమణ(54) అకాల మరణంపై రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి రాటకొండ వెంకటేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతునికి సంతాపం తెలిపి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆర్‌జె.వెంకటేష్‌తో పాటు అంత్యక్రియల్లో మాజీ ఎంపిపిలు రెడ్డప్పరెడ్డి, రామక్రిష్ణ, మల్లికార్జునయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు రమణ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రాజన్న, సర్పంచ్‌లు మలప్ప, రెడ్డప్ప, మాజీ సర్పంచ్‌లు రమణ, శ్రీరాములు, రెడ్డప్ప, లక్ష్మన్న, రఫి, మైనార్టీ నాయకులు వసీంఖాన్,ఖాషీం, చిట్టి, నాయకులు నరేంద్ర, చంద్రా, రెడ్డప్ప, సోమశేఖర్, ఎల్లారెడ్డి, జయరామ్, మల్లికార్జునరెడ్డి, రెడ్డప్ప, అభిమానులు పాల్గొన్నారు.

# పీలేరులోని ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వం నుంచి అనుమతిలేని స్కూల్‌ను సీజ్‌చేయాలి : రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి



**పీలేరు,జూన్ 14 ప్రభాతవార్త:**
విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పార్వతి ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి మాట్లాడుతూ పీలేరులోని ప్రయివేటు స్కూల్‌లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థుల తల్లిదండ్రులుని మబ్బుపెడుతూ మొదటి రెండో తరగతుల నుంచే ఒలంపియాడ్, ఐఐటీ , కర్కులమ్ పేర్లతో వేలాది రూపాయలు విద్యార్థుల దగ్గర నుంచి వసూలు చేస్తున్నారన్నారు. ప్రయివేటు స్కూల్ నందు యూనిఫామ్, బెల్టు, టై, అమ్మకూడదని ప్రభుత్వం చెప్పిన ప్రయివేటు యాజమాన్యం వారు మాత్రం విచ్చలవిడిగా దోచుకుంటున్నారన్నారు. బిల్డింగ్ నిర్మాణంలో జరుగుతున్నప్పటికి ప్రయివేటు స్కూళ్లకి జిల్లా విద్యాశాఖాధికారులు ఏ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అనుమతులు జారీ చేశారని పేర్కొన్నారు. తక్షణమే ప్రయివేటు స్కూళ్ల అనుమతులు రద్దుచేయాలని డిమాండు చేశారు. జిల్లా వ్యాప్తంగా కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఒక అనుమతి పొంది బ్రాంచిలు నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈసందర్భంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలపై దృష్టి సారించండి

### – ఆర్డీవో హరిప్రసాద్



**తంబళ్లపల్లె, జూన్ 13, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండలంలోని రెవెన్యూ సమస్యలతో పాటు విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పలు రకాల సర్టిఫికెట్లు సకాలంలో పంపిణీ చేసి పరిష్కరించాలని మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్ తహసీల్దారు బ్రహ్మయ్యకు సూచించారు. శుక్రవారం ఆయన తహసీల్దారుతో కలిసి తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలో పెద్దమండెం రహదారులలో ఏర్పాటు చేస్తున్న టపాసుల దుకాణ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ యంత్రాంగం సమిష్టి కృషితో నిర్వహించడం హర్షనీయమన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగంతో పాటు పోలీసు యంత్రాంగం సమిష్టి కృషి స్థానిక రాజకీయ పార్టీల నాయకులు సహకారంతో సజావుగా ఎన్నికలు జరిగినట్లు చెప్పారు. నూతన ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ప్రభుత్వ నిర్ణయం మేరకు భవిష్యత్తు రెవెన్యూ శాఖ అధికారులు పని చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు సంబంధించిన పాస్ బుక్కుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కార్యాలయం చుట్టూ తిప్పుకోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు రమణ, భద్ర, పూజారి వెంకటరమణ, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

# శ్రీభద్రకాళీ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు

**చిట్వేలి, జూన్ 13, ప్రభాతవార్త:**
చిట్వేలి గ్రామం పాత చిట్వేలిలో వెలసిన శ్రీవీరభద్ర సమేత భద్రకాళీ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక అలంకరణ గావించారు. అభిషేకాలు, హారతులు, దూపదీప నైవేద్య క్రతువులను నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ ఆలయ పెద్దలు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

# మంత్రి అచ్చెన్నాయుడును కలిసి జగన్ రాజు



**రాజంపేట అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజారపు అచ్చెన్నాయుడును శుక్రవారం రాజంపేట తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఇరువురి నాయకుల మధ్య పలు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం మంత్రిని పార్టీ నాయకులతో కలిసి మంత్రిగా నియమితులైన సంధర్భంగా దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ చమర్తి సురేష్ రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ ఆహ్మద్, బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్‌రాజు, గోరాన్ చెరువు మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్‌ను కలిసి రమేష్ నాయుడు



**రాజంపేట అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త:**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ మంత్రిగా నియమితులైన సత్యకుమార్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఒక సామాన్య కార్యకర్తగా ఏబీవీపి నుండి పనిచేసి, అనంతరం వెంకయ్య నాయుడు దగ్గర పనిచేసి, అనంతరం బీజేపిలో రెండు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సత్యకుమార్‌కు మంత్రి పదవి రావడం పట్ల హర్శం వ్యక్తం చేశారు. నిబద్ధతగా పనిచేసేటువంటి ఒక సామాన్య కార్యకర్తకు కూడ ఉన్నతమైన స్థానం కల్పించేది ఒక బీజేపి అని ఈ సంధర్భంగా తెలియజేశారు. ఈ సంధబ్బంగా మంత్రి సమ్యకుమార్‌కు రమేష్ నాయుడు మిఠాయిలు తినిపించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త:**
శుక్రవారం కడపలోని యోగివేమన యూనివర్సిటి లోని వైస్ చాన్స్‌లర్ చింత సుధాకర్‌తో ప్రొద్దుటూరులోని యోగివేమన ఇంజనీరఇంగ్ కాలేజి కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాల, ఇతర సమస్యలు పరిష్కరించాలని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ కోరారు. గత రెండు సంవత్సరాలుగా వైసీపీ పాలకుల చేతిలో ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్, యూనివర్సిటి రిజిస్టర్ ఇష్టానుసారంగా ప్రవర్తించి జీవో నెంబర్ 110 అమలు చేయకుండా జీతభత్యాలు చెల్లించలేదని, కొంతమంది అధ్యాపకులకు కేవలం రెండు సంవత్సరాలలోనే సాధ్యం కానీ పిహెచ్‌డీ పూర్తి చేసి సర్టిఫికెట్ అందించలేని ఎడల ఉద్యోగం నుంచి తొలగిస్తాం అని విచిత్ర దోరణి ప్రిన్సిపాల్, రిజిష్టర్ వ్యవహరిస్తున్నారని వీటిపై జోక్యం చేసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని వీసితో వివరించినట్లు ఆయన తెలిపారు. అనంతరం విసి సోమవారం లోపు ఖచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# అచ్చంనాయుడు ఆధ్వర్యంలో వ్యవసాయ రంగానికి కొత్తపుంతలు



**పీలేరు, జూన్ 14 ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కే. అచ్చంనాయుడు నేతత్వంలో వ్యవసాయరంగం కొత్తపుంతలు తొక్కుతుందని ఆశాభావాన్ని పీలేరు ప్రకతి వ్యవసాయ నిపుణులు బోదేషావలి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రైతులకు నిర్ణీత సమయంలో నాణ్యమైన విత్తనాలు వ్యక్తిగతంగా సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందుతాయని రాష్ట్రంలో వ్యవసాయ రంగం పురోగాభివద్ధి చెందుతుందని బోదేషావలి ఆకాంక్షించారు.

# రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జంతువుల సంరక్షణ చట్టాల

### అమలుకు జిల్లాకు నోడల్ అధికారి నియామకం



**కడప క్రైం, జూన్ 13, ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఏపీ హైకోర్టు ఉత్తర్వుల ఏరకు ఏపీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీశ్‌కుమార్ గుప్తా ఐపిఎస్ మరియు చీఫ్ ఆఫీస్ జారీచేసిన ఆదేశాల ప్రకారం పశువులు, జంతువుల సంరక్షణ చట్టాల అమలు సక్రమంగా జరగడానికి కడప దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీ ఎస్.రమాకాంత్‌ని కడప జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జంతువుల అక్రమ రవాణా మరియు అక్రమ వధ విషయంలో ప్రజలకు ఏ విధమైన సమాచారం కానీ ఇబ్బంది కానీ జరిగినట్లయితే ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా జిల్లా స్థాయి నోడల్ అధికారి ఎస్.రమాకాంత్‌ను ఆయన కార్యాలయంలో నేరుగా లేదా ఫోన్ నంబరు 9121100535కి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కడప ఆర్డీవో ఆఫీసు నందు, పోలీసు, మున్సిపల్, పశుసంవర్ధకశాఖల అధికారులతో కూడిన 24/7 పనిచేస్తున్నట్లు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబరు 08562-294446 తెలియజేయగలరని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. జంతువుల అక్రమ రవాణా, అక్రమ వధ విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారు శిక్షార్హులవుతారని ఆయన పేర్కొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన కడప జిల్లా వైసీపీ నాయకులు



**కడప కార్పొరేషన్, జూన్ 13, ప్రభాతవార్త:**
విజయవాడ తాడేపల్లిలో శుక్రవారం వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ ఆర్.రమేష్‌యాదవ్, వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పల శివ యాదవ్, నేట్లపల్లి శివరామ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జరిగతిన ఎన్నికల ప్రక్రియ తీరును వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాడర్ ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని 2029లో అధికారంలోకి వస్తామని అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తెలిపినట్లు పేర్కొన్నారు. కొంత కాలం వ్యవధి తర్వాత మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వంపై ప్రజా క్షేత్రంలో పోరాడేందుకు వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని వివరించినట్లు పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేట్ డే



**చిట్వేలి, జూన్ 13, ప్రభాతవార్త:**
ఐసీడీఎస్ చిట్వేలి ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేట్ డేని సీడీపీవో రాజేశ్వరి పిలుపు మేరకు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిట్వేలి, పెనగలూరు మండల పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ విద్యను పూర్తి చేసుకొని ప్రాథమిక పాఠశాలలో చేరుతున్న ఐదు సంవత్సరాల పిల్లలకు గ్రాడ్యుయేట్ డే నిర్వహించారు. పిల్లలకు తలపై టోపీ, చేతిలో సర్టిఫికెట్లు ఉంచారు. తద్వారా పిల్లలపై తరగతులకు వెళున్నామన్న ఉత్సాహాన్ని కల్పించడం కోసం ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీడీపీవో రాజేశ్వరి అన్నారు. ప్రత్యేకించి అంగన్‌వాడీ కేంద్రాలలో ఆట పాటల విద్య ద్వారా అక్షరాలను, అంకెలను, పదాలను పరిచయం చేస్తూ వారి మేధాభివృద్ధిలో అంగన్‌వాడీ పాత్ర కీలకమన్నారు. విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు తమ పిల్లలను పంపే బాధ్యత తల్లిదండ్రులదన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ చిట్వేలి ప్రాజెక్టు సూపర్‌వైజర్లు వసుంధరమ్మ, విశాలాక్షి, సురేఖ రాణి, బాలాజీ నగర్ అంగన్‌వాడీ కార్యకర్త సుజనా, హెల్పర్లు తల్లిదండ్రులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడపలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం

### – కడప మేయర్ సురేష్‌బాబు



**కడప కార్పొరేషన్, జూన్ 13, ప్రభాతవార్త:**
కడప నగరంలో నవీకరించబడిన షోరూం పున: ప్రారంభించడం శుభ పరిణామమని కడప మేయర్ కె.సురేష్‌బాబు అన్నారు. జోయాలుక్కాస్, వరల్డ్స్ ఫెవరెట్ జ్యువెలరీ, ఆధునిక షోరూం అని, డిజైన్స్‌తో కూర్చిన కలెక్షన్లతో, సదుపాయాలతో కస్టమర్ సర్వీసులతో కూడిన సాటిలేని జ్యువెలరీ షాపింగ్ మాల్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శుక్రవారం కడపలో జోయాలుక్కాస్ జ్యువెలంరీ పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, ఎండీ మాట్లాడుతూ కడపలో మా షోరూంను పున: ప్రారంభించడానికి ఆనందిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ఇంతకు ముందు కంటే మరింత ఘనంఆ ఉందని, అద్భుతమైన డిజైన్ల శ్రేణి సేవలు, నాణ్యత పట్ల అంకిత భావాన్ని కృషి చేసినట్లు చెప్పారు. కస్టమర్లు అన్ని రకాల డిజైన్లను రూపొందించడం జరిగిందన్నారు. కడపలో పునరుద్దరించబడిన షోరూం అభివృద్ధితో సౌకర్యవంతమైన షాపింగ్ వాతావరణం రూపొందించబడిందన్నారు. ప్రతి ఆభరణం వివరాలను తయారు చేసిన శాశ్వతమైన క్లాసిక్స్ నుంచి సమకాలీన డిజైన్ల వరకు విస్తృత శ్రేణి జ్యువెలరీని కస్టమర్లు అన్వేషించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ విజయవంలో అధికారుల కృషి ఎనలేనిది

### – సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు : – జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్

**రాయచోటి, జూన్ 13, ప్రభాతవార్త:**
2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాన్ని అత్యంత పటిష్టమైన ప్రణాళికతో శాంతియుతంగా నిర్వహించి విజయవంతం చేయడంలో అధికారుల కృషి ఎనలేనిదని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఆయన సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ గురించి వివరించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే తక్కువ మానవ వనరులు ఉన్నా సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించామన్నారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం చేసిన కృషిని అబ్జర్వర్లతో పాటు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, కేంద్ర ఎన్నికల సంఘం కూడా అభినందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. శాంతిభద్రతల విషయంలో పోలీసు శాఖను అభినందించారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ అడ్మినిస్ట్రేషన్‌లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ గత ఫిబ్రవరి మాసం నుంచి అధికారులందరూ కొత్త ఎనర్జీతో ఎన్నికల ఒరవడిని సాహసోపేతంగా నిర్వహించారన్నారు. అంతకు ముందు అడిషనల్ ఎస్పీ రాజకమల్, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణరావు, ఆర్డీవోలు మోహన్‌రావు, రంగస్వామి, హరిప్రసాద్, సిరికల్చర్ డీడీ రాజశేఖర్‌రెడ్డి తదితర జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో ఎదుర్కొన్న అనుభవరాలు వివరించారు. కలెక్టరేట్‌లో ఎన్నికల సూపరింటెండెంట్ నరసింహారావు పాడిన పాటలు అందరినీ అలరించాయి. అనంతరం ఎన్నికల విధుల్లో పాల్గొన్న జిల్లా నోడల్ అధికారులు, పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను జిల్లా కలెక్టర్ అందజేశారు. అలాగే జిల్లా కలెక్టర్‌కు జిల్లా అధికారుల బృందం శాలువా కప్పి ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

# బస్సులో మరిచిని బ్యాగు తిరిగి అప్పగింత

**మైదుకూరు జూన్ 14, ప్రభాతవార్త :**
గురువారం రోజు కడప నుండి మైదుకూరుకు వస్తున్న బస్సులో కాసినాయన మండలం అక్కపేటకు చెందిన మురుకూటి గుర్విరెడ్డి తన బ్యాగును బస్సులో మరిచి పోవడం జరిగింది.మరిచి పోయిన బ్యాగును బస్సు కండక్టరు బస్సు ఇన్కమింగ్ అయ్యే సమయంలో బ్యాగు బస్సులో ఉన్నది గమనించి బ్యాగు,వస్తువులను క్యాస్ కట్టె సమయంలో డిసిఇకి అప్పజేప్పడం జరిగింది.బ్యాగు పోయిన వ్యక్తి మరుసటి రోజు వచ్చి ఆర్టీసి వారికి సమాచారం ఇవ్వడంతో ఆ బ్యాగును సెక్యూరిటి హెడ్ కానిస్టేబుల్ మరియు ఆన్ డ్యూటి కానిస్టేబుల్ విజయ సమక్షంలో ప్రయాణికునికి అందజేయడమైనది.వస్తువుల విలువ దాదాపు 20వేల రూపాయలు ఉండవచ్చునన్నారు.ఇవి అందజేయు సమయంలో డిసిఇ జయమ్మ.జనరల్ ఎడిసి లక్షుమయ్య.ఎస్‌ఎండి రఫీ,కండక్టరు ఒపిఆర్‌ఎస్ సుబ్బయ్య తదితరులున్నారు.

# బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి





**రాయచోటి, జూన్ 14, ప్రభాతవార్త:**

బక్రీద్ పండగను మత సామరస్యంతో విశ్రాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా జేసీ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మత సామరస్యానికి ప్రతీక అని, జూన్ 17వ తేదీ బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాద్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. రాయచోటి పట్టణంలో ఉన్న జంతు వధశాలల నందు నీటి సమస్య రాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. జంతు వధ శాల నందు వచ్చే వ్యర్థాలను దూరంగా వేయాలని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 34వ వార్డు నందు డ్రైనేజీ కాలువల్లో చెత్త పేరుకుపోయి డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి వస్తోందని కాలువల్లో మురికిని తొలగించి సమస్య పరిష్కరించాలని 34వ వార్డు ముస్లిం మత పెద్దలు జాయింట్ కలెక్టర్‌కు సూచించారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని జేసీ మున్సిపల్ అధికారులకు తెలిపారు. రాయచోటి పట్టణంలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని బక్రీద్ పండగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండగను జరుపుకోవాలన్నారు.

జిల్లాలో ఎక్కడా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏమైనా సమస్యలుంటే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డా.రాజ్‌కమల్, డీఆర్‌ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా హామీలు అమలు చేయడం టిడిపి ప్రభుత్వం లక్ష్యం



**ప్రొద్దుటూరు, జూన్ 14, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వేగవంతంగా అ మలు చేసే దిశగా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో భాగంగా సీఎంగా చంద్ర బాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే 5ప్రధాన హామీల అమలుకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొందిన సంగతి తెలిసిందే అన్నారు. తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఐదు ప్రధాన హామీలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలోని ఏపీ యువతకు మెగా డీఎస్సీ ప్రకటిస్తామన్న హామీకి మొదటి సంతకం చేశారన్నారు. అలాగే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంట్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 4000కు పెంపు, ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేస్తూ ఐదు హామీల అమలుకు సంతకాలు చేశారన్నారు. మిగిలిన సూపర్ సిక్స్ మరి కొన్ని హామీలను ఐదు లేక ఆరు నెలలలోపే హామీలు అమలు చేసి ప్రజలకు ఫలితం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరీ ముఖ్యంగా నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి పనులను వేగవంతం చేసి రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేయడమే చంద్రబాబు లక్ష్యం అన్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాలయామకు త్రాగునీరు సాగునీరు అందించడమే ప్రధాన అజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలపై అల సత్వం వహించకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు ఆయన తెలిపారు. అందుకే శుక్రవారం గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇల్లు లేని నిరుపేదల ఇంటి నిర్మాణాలు ఏ మేరకు పూర్తయ్యాయి వాటికి సంబంధించిన నిధుల మంజూరు లాంటి వాటిపై సమీక్ష నిర్వహించి తెలుసుకోవడం జరిగిందన్నారు. అందులో కాంట్రాక్టర్లకు బిల్లులు రాని సమస్య కూడ అధికారులు తన దృష్టికి తెచ్చారని వీటిన్నింటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైసీపీ నేతలు ఎందుకు ఓటమి చెందామో సమీక్షించుకోకుం డా ప్రజలే తప్పు చేసినట్లుగా మాట్లాడటం హాస్యాస్పదం అన్నా రు. 2029లో తిరిగి వైసిపి అధికారం చేపడుతుందని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. త్వరలోనే వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ కాంగ్రెస్ పార్టీలోకి చేరాలయి ఆలోచన చేస్తున్నదనిఅన్నా రు. రాష్ట్రంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు తీసుకోకుండా ఎ న్నికలలో టిడిపికి ఓటు వేసిన వేయకపోయిన ప్రజలందరికి ఒకే పాలన అందించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ నిరుద్యో గులకు శుభవార్త చెబుతూ మెగా డీఎస్సీలు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ సంధర్భంగా సిఎం చంద్ర బాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, టి డిపి నాయకులు వెంకటేశ్వర్లు, బాబు, చౌడం వెంకటకొండయ్య, భోగా శివకళ్యాణి, పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణి



**ప్రొద్దుటూరు, జూన్ 14, ప్రభాతవార్త:**

అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ ఫౌండేషన్ ఇంచార్జ్ రాయచోటి వాసులు మర్రిపాటి అమర్నాథ్ రెడ్డి, పూర్ణిమ రెడ్డిల కుమారుడు మర్రిపాటి లోహిత్ కుమార్ రెడ్డి 9వ పుట్టిన రోజు సంధర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. అలాగే మరొక చోట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. శూలం లక్ష్మిదేవి మాట్లాడుతూ అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారు ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రొద్దుటూరు పట్టణ వాసుల ఆశీస్సులు పొందుతున్నారని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ కార్యదర్శి శూలం శివప్రసాద్ యాదవ్, మల్లికార్జున పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**బద్వేలు అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త :**

మున్సిపాలిటి పరిధిలో నెలకొన్న సమస్యలపై శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ వ్యాప్తంగా ఉన్న సమస్యలు అందుకు తగిన పరిష్కారాలు తీసుకునేలా సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. కావున ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో జరిగే సమావేశానికి అన్ని వార్డుల కౌన్సిలర్లతో పాటు సంబంధిత శాఖాధికారులు హాజరవ్వాలన్నారు.

## ఇచ్చినమాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

**వేంపల్లె, జూన్ 14, ప్రభాతవార్త :**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సంతకాలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటను నిలబెట్టుకున్నారని దేవస్థాన మాజీ పాలకమంలి సభ్యులు పి.వి.రమణ, నాగలక్ష్మిలు పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లె మిషన్‌వీధిలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి టీడీపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై సంతకం చేసి నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. అలాగే పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, అన్నక్యాంటిన్‌ల పునరుద్ధరణ, నైపుణ్య గణన, తదితర ఫైళ్లపై సంతకాలు చేయడం జరిగిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ తదితర వాటిపై కూడా సంతకాలు చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్లనే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయిందన్నారు. అనంతరం ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో కూడా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండలం అభివృద్ధి పథంలో నడుస్తున్నాందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చావలి సంటెన్న, చింతలమడుగుపల్లెకు చెందిన టీడీపీ నాయకులు రామస్వామి, నాగశేఖర్, బాలయ్య, ఎం.వి.రమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నాగేష్, రాజేష్, నాగముని, రామాంజనేయులు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మలేరియా మాసోత్సవాలు

**ఖాజీపేట, జూన్ 14, ప్రభాతవార్త:**

ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో శుక్రవారం ఖాజీపేట సచివాలయం పరిధిలో సుంకేసుల హరిజన వాడ సెంటర్, మలేరియా మాసోత్సవాలు ఫ్రై డే డ్రై డే నిర్వహించారు. జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు మరియు గ్రామ ప్రజలకు అవగాహణ కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్.ముబీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ అంటు వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, దోమ ల్వారా నియంత్రణ, మలేరియా, పైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, పచ్చ జ్వరము మొదలగు జబ్బుల గురఇంచి ప్రజలకు అవగాహణ కల్పించారు. ప్రజలె దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటు నుండి రక్షించుకోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు మరియూ ఇంటి బయట డ్రైనేజి కాలువలు నరిశుభ్రముగా పెట్టుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. మలేరియా మాసోత్సవాలు ప్రతి ఒక్క గ్రామాల్లో నిర్వహించి ప్రజలకు దోమల పట్ల అవగాహణ కల్పించి, దోమలను నియంత్రించే విధానాలను డెమూనిస్ట్రేషన్ అభిట్ పిచికారి చేసి లార్వా సర్వే నిర్వహించడం చేసి దోమలు అభివృద్ధికి అయ్యే కారణాలు చూపించారు.



ప్రజలకు అవగాహణ కల్పిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు

## భక్తి శ్రద్దలతో పోలేరమ్మ తిరుణాల

**అట్లూరు,జూన్ 14 ,ప్రభాతవార్త:**

అట్లూరు.బద్వేల్ కడప ప్రధాన రహదారి మెయిన్ రోడ్డు ప్రక్కన మండలంలోని రెడ్డిపల్లె గ్రామం వద్ద వెలసిన పోలేరమ్మ తల్లి మూడవవార్షికోత్సవాన్ని ఆలయ ధర్మకర్త డబ్బుగోడ్ల వెంకటేష్ యాదవ్,సర్పంచ్ నాగంనర్సా రెడ్డి,మాజీ సర్పంచ్ నాగం లక్ష్మి నరసింహారెడ్డి, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ డబ్బు గోడ్ల ఐతయ్య యాదవ్,పైడి పెద్ద ఎల్లయ్య, జంగటి ఎద్దులయ్య ,బుర్రి కృష్ణ యాదవ్ తదితర ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లు చేశారు. నేడు శనివారం మధ్యాహ్నం, రాత్రికి అన్నదాన కార్యక్రమం, రాత్రికి చెక్కభజన, ఆదివారం స్వామివారికి పూజా,కార్యక్రమం మధ్యాహ్నం పోలేరమ్మ పోతురాజు స్వామి దగ్గర పొంగళ్ళు మరియు స్వామి వారికి పొట్టేలు కోడి పుంజులు గ్రామ దేవతకు బలి ఇవ్వనున్నారని, రాత్రికి పాట కచేరి,సోమవారం రోజు మధ్యాహ్నం బండలాగుడు పోటీలు కలవని సోమవారం వరకు ఈ తిరుణాల జరగన్నుట్లు రెడ్డిపల్లె గ్రామ ప్రజలు మరియు మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ వచ్చి తిరుణాల విజయవంతం చేయాలని కోరారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**బద్వేలు అర్బన్, జూన్ 14 (ప్రభాతవార్త) :**

పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ లో చేయు మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు డిప్యూటి ఎగ్జాక్యూటివ్ ఇంజనీర్ కులాయప్ప, టౌన్ ఏఈ రమణ, రూరల్ ఏఈ చిన్నయ్యలు శుక్రవారం ఒక సమావేశంలో తెలిపారు. కావున ఈ అంతరాయమునకు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## ప్రతిరోజు మంచినీటి సరఫరా జరిగేలా చూడాలి

**పులివెందుల రూరల్, జూన్ 14, ప్రభాతవార్త :**

పట్టణంలో ప్రతిరోజు మంచినీటి సరఫరా జరిగేలా చూడాలని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి సూచించారు. పట్టనంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి లీకేజీలను గుర్తించి నీటి వృథాను అరికట్టాలని తెలిపారు. ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని మరింత మెరుగు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, టౌన్‌ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.














